క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
15 ANNIVERSARY
హైదరాబాద్
7-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 2
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఆక్వా రైతాంగానికి అండగా నిలవాలి

- రొయ్యలకు సుంకం మినహాయించేలా చూడండి
- 27% దిగుమతి సుంకంతో ఆక్వాకు నష్టం
- ఏపీ జీడీపీలో మత్స్యరంగం కీలకం
- కేంద్ర మంత్రి గోయల్‌కు సీఎం బాబు లేఖ



అమరావతి, భారత్ నుంచి వెళ్లే సముద్ర ఆహార ఉత్పత్తులపై 27% దిగుమతి సుంకం విధించిన అమెరికా ప్రభుత్వంతో వెంటనే చర్చలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రప్రభుత్వానికి సూచించారు. సుంకాల జాబితా నుంచి రొయ్యల ఉత్పత్తులను మినహాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ఆదివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర జీడీపీలో మత్స్యరంగం కీలక భూమిక పోషిస్తోందని, అమెరికా సుంకాల కారణంగా ఆక్వా పరిశ్రమ నష్టపోతోందని తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో రైతాంగానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. 'భారత్ నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం 27% దిగుమతి సుంకం విధించింది. ఈనెల 5 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. 2023-24లో

2లో

# ఈ పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన



- పేదలందరికీ ఆహార భద్రత కల్పించేందుకే రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- భద్రాద్రి జిల్లా సారపాకలోని గిరిజన లబ్ధిదారు ఇంట్లో సన్నబియ్యంతో భోజనం
- ఆ కుటుంబానికి కొత్తవస్త్రాల అందజేత సీఎంతో పాటు భట్టి , తుమ్మల, పొంగులేటి

బూర్గంపాడు, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ పథకంతో పేదవారి కళ్లలో ఆనందం చూశానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పేదవాడి ఇంట్లో సన్నబియ్యంతో అన్నం రుచిని స్వయంగా చూడడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, 80 శాతానికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలోని ముత్యాలమ్మపేటకు చెందిన ఆదివాసీ కుటుంబం, సన్నబియ్యం లబ్ధిదారు బూరం శ్రీనివాసరావు

- మిగతా 2వ పేజీలో



2లో

# వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

- భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుక
- పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ముఖ్యమంత్రి పర్యటన, ట్రాఫిక్ ఆంక్షలతో ఇబ్బంది పడిన భక్తులు
- నేడు శ్రీరాముడికి పట్టాభిషేకం

# సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబి ఎన్నిక



మదురై: సీపీఎం ప్రధాన కార్యదర్శిగా కేరళకు చెందిన సీనియర్ నేత మరియమ్ అలెగ్జాండర్(ఎంఏ) బేబి ఎన్నికయ్యారు. తమిళనాడులోని మదురైలో ఆదివారం జరిగిన సీపీఎం 24వ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ఈ ఎన్నిక జరిగింది. కొందరు నేతలు ఆల్ ఇండియా కిసాన్ సభ(ఏఐకేఎస్) అధ్యక్షుడు అశోక్ ధవాలేను ఈ పదవికి బలపరిచారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో బేబి ఎన్నికైనట్లు ప్రకటించారు. కొత్తగా ఏర్పాటైన 18 మందితో కూడిన పార్టీ అత్యున్నత నిర్ణాయక మండలి పొలిట్ బ్యూరో ఎంఏ బేబిని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది.

2లో



# నేడు, రేపు అల్లూరి జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన

పాడేరు: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమ, మంగళవారాలు అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి విమానంలో బయలుదేరి

# బ్రిటన్ ఎంపీలతో అనుచిత ప్రవర్తన!

జెరూసలేం: ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన ఇద్దరు బ్రిటన్ ఎంపీలను అక్కడి అధికారులు అడ్డుకుని నిర్బంధించారు. దీంతో, ఈ ఘటనపై బ్రిటన్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ మండిపడ్డారు. వివరాల ప్రకారం.. బ్రిటన్‌లో అధికార లేబర్ పార్టీకి చెందిన యువాన్ యాంగ్, అబ్తిసామ్ మొహమ్మద్ ఇద్దరూ శనివారం ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లారు. లుటాన్ నుంచి ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో

2లో

# దేశానికే తలమానికం

- తమిళ మాధ్యమంలో వైద్యవిద్య అందించాలని స్టాలిన్ ప్రభుత్వానికి సూచన
- తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని స్పష్టికరణ
- మోదీ కార్యక్రమానికి గైర్హాజరైన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్



చెన్నై: తమిళనాడులోని రామేశ్వరంలో నూతన పంబన్ రైల్వే వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జిగా రికార్డుకెక్కిన ఈ వంతెనను జాతికి అంకితం చేశారు. ఈ వంతెన దేశానికే తలమానికం అని వ్యాఖ్యానించారు. అలాగే రామేశ్వరం-తాంబరం (చెన్నై) కొత్త రైలుకు పచ్చజెండా ఊపారు. వర్టికల్ బ్రిడ్జి గుండా రాకపోకలు సాగించే కోస్ట్‌గార్డ్ షిప్‌ను సైతం ప్రారంభించారు.

అనంతరం సభలో పాల్గొన్నారు. ఈ కీలకమైన కార్యక్రమానికి తమిళనాడు సీఎం స్టాలిన్ గైర్హాజరయ్యారు. ఆదివారం ఉదకమండలంలో అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉండడంతో తాను రాలేకపోతున్నట్లు ముందుగానే సమాచారం ఇచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వ తీరుపట్ల ఆగ్రహంతో ఉన్న స్టాలిన్ ప్రధాని మోదీ కార్యక్రమానికి

# HCU విషయంలో కాంగ్రెస్ ఇంచార్జ్ సూచనలేంటి బండి సంజయ్

- మంత్రివర్గ విస్తరణలో ఏఐసీసీదే నిర్ణయమా
- తెలంగాణలో పాలనను భ్రష్టు పట్టించారు
- ఎంఐఎంకు కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్

2లో



# భూముల వేలాన్ని విరమించుకోవాలి

# వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం





భద్రాద్రి కొత్తగూడెం: దక్షిణ అయోధ్యగా పేరు గాంచిన భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణం ఆదివారం వైభవంగా సాగింది. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి శ్రీరామనవమి వేడుకలకు హాజరై జానకి రాములకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ వేడుకను ప్రత్యక్షంగా చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా భద్రాచలం తరలివచ్చారు. జై శ్రీరామ్ నినాదాల మధ్యన సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉదయం పది గంటల సమయంలో మిథిలా స్టేడియానికి తీసుకొచ్చారు. ముందుగా కల్యాణ వేడుకకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా విష్వక్సేన పూజ చేశారు. ఆ తర్వాత పుణ్యావాచనం, శ్రీయోద్వాహం, యోక్త్రాబంధనం, అలంకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12:01 గంటల సమయంలో అభిజిత్ లగ్నంలో వధూవరులైన సీతారాముల శిరస్సుపై జీలకర్ర, బెల్లం ఉంచారు. 12:13 గంటల సమయంలో మాంగళ్య ధారణ జరగగా ఆ తర్వాత తలంబ్రాల వేడుక నిర్వహించారు. చివరిగా మధ్యాహ్నం 12:36 గంటల సమయంలో హారతి ఇవ్వడంతో పెళ్లి తంతు ముగిసింది. సీఎంతో పాటు ఆయన సతీమణి గీత, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, కొండా సురేఖ, పలువురు ప్రజాప్రతినిధులు ఈ వేడుకకు హాజరయ్యారు.

### నేడు పట్టాభిషేకం..

సోమవారం శ్రీరాముడి పట్టాభిషేకం జరగనుంది. కల్యాణం ముగిసిన మరుసటి రోజు భద్రాచలంలో శ్రీరాముడికి పట్టాభిషేకం జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ వేడుకలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా రానున్నారు.

### తలంబ్రాలపై శ్రీరామ నామం

జనగామ: జనగామకు చెందిన కె.శ్రీలత శ్రీరామ నవమిని పురస్కరించుకొని వారం రోజులు కష్టపడి 5,100 బియ్యం గింజల (తలంబ్రాలు)పై శ్రీరామ సూక్ష్మ అక్షరాలు రాసి వేద పండితులకు అందజేశారు.

### భక్తులకు ట్రాఫిక్ ఇక్కట్లు..

ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2:20 గంటల వరకు మొత్తంగా 3.20 గంటల పాటు ముఖ్యమంత్రి భద్రాచలంలో ఉన్నారు. ఈ సందర్భంగా పోలీసుల ఆంక్షలు భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయి. 3:30 గంటలకు ఆంక్షలు ఎత్తివేయడంతో ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చిన వాహనాలతో పట్టణంలో అనేక చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శ్రీసీతారాముల కల్యాణ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ నుంచి తలంబ్రాలు తీసుకొచ్చే ఆనవాయితీ ఉంది. అయితే స్థానిక తహసీల్దార్ ఖయ్యూం ఈ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్నారు. దీంతో ఆదివారం ఆయన కులమత భేదాలను పక్కనపెట్టి తలంబ్రాలను తీసుకొచ్చి రాములోరి వివాహంలో పాల్గొన్నారు.

## ఈ పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన

(మొదటి పేజీ తరువాయి)

ఇంట్లో సీఎం రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి భోజనం చేశారు. తొలుత తమ ఇంటికి చేరుకున్న ముఖ్యమంత్రికి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం రేషన్‌షాపు నుంచి తీసుకువచ్చిన సన్నబియ్యంతో వండిన అన్నంతోపాటు పాయసం, పులిహోర, తోటకూర పప్పు, గోంగూర చట్నీ, బెల్లం పానకం, ఇతర ఆహార పదార్థాలు వడ్డించారు. కాగా, భోజనం చేస్తున్న సమయంలో సీఎం ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారి కుటుంబ పరిస్థితులు, జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం పథకం తమ లాంటి పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని వారు సీఎంకు తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకమంటూ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భోజనం అనంతరం ఆ కుటుంబ సభ్యులను సీఎం అభినందించారు. వారికి నూతన వస్త్రాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లారు. లబ్ధిదారు తల్లి పద్మావతి మాట్లాడుతూ.. తన భర్త శంకరరావు జీసీసీ సేల్స్‌మేన్‌గా పనిచేసి 2015లో రిటైరయ్యారని, తన కుమారుడు ఏంఏ బీఈడీ చదువుకుని కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని, తన కుమార్తె సుహాసిని చిన్నప్పటి నుంచి మానసిక ఇబ్బందులతోపాటు కనుచూపు లేక అవస్థలు పడుతోందని సీఎంకు చెప్పారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి.. వారి సమస్యలను పరిష్కారించాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సుల వల్లే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ఇంటికి భోజనానికి వచ్చారంటూ బూరం శ్రీనివాసరావు కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. నిరుపేదలమైన తమ ఇంట్లో సీఎంతోపాటు డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు భోజనం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ శ్రీరామ నవమిని తమ జీవితంలో మర్చిపోలేమని అన్నారు.

## నేడు, రేపు అల్లూరి జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

8గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం చాపరాయికి 11గంటలకు చేరుకుంటారు. దీనికి అవతల వైపున సుమారు 3కిలోమీటర్ల దూరంలో ఉన్న పెదపాడు గ్రామాన్ని సందర్శించి, రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడినుంచి డుంబ్రిగుడకు చేరుకుంటారు. అల్లూరి జిల్లాకు మంజూరు చేసిన సుమారు 200 రోడ్ల నిర్మాణాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. తర్వాత అరకులోయ వెళ్లి ఏపీటీడీసీ హరిత రిసార్ట్స్‌లో రాత్రి బసచేస్తారు. మరుసటి రోజు(మంగళవారం) ఉదయం 10 గంటలకు అరకులోయ మండలం సుంకరమెట్ట సమీపంలోని కాఫీ తోటలకు చేరుకుని, అటవీ శాఖ చెక్కలతో నిర్మించిన కాలిబాట వంతెనను ప్రారంభిస్తారు. అనంతరం రోడ్డు మార్గంలో పవన్ విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు చేరుకొని ఎకో టూరిజంపై అధికారులతో సమీక్షిస్తారు.

## సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబి ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా, 85 మందితో కూడిన సెంట్రల్ కమిటీలోకి 20 శాతం మంది మహిళలను తీసుకున్నట్లు ఆ పార్టీ 'ఎక్స్'లో తెలిపింది. 2023 సెప్టెంబర్‌లో అనారోగ్య కారణాలతో సీతారాం ఏచూరి కన్నుమూయడంతో ప్రధాన కార్యదర్శి పోస్టు ఖాళీ అయింది. అప్పటి నుంచి ప్రకాశ్ కారత్ తాత్కాలిక సమన్వయకర్తగా ఆ బాధ్య తలను నిర్వర్తిస్తున్నారు. కాగా, పొలిట్ బ్యూరో నుంచి సీనియర్ నేతలు ప్రకాశ్ కారత్, బృందా కారత్ వైదొలిగారు. వీరిద్దరితోపాటు మణిక్ సర్కార్‌ను పార్టీ కేంద్ర కమిటీకి ప్రత్యేక ఆహ్వాని తులుగా ప్రకటించినట్లు సమాచారం. కేరళలోని ప్రక్కులంలో 1954లో జన్మించిన ఎంఏ బేబి విద్యార్థి దశలోనే సీపీఎం పట్ల ఆకర్షితుడయ్యారు. కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్ సభ్యుడయ్యారు. కొల్లమ్‌లోని ఎస్ఎన్ కాలేజీలో బీఏలో చేరినా చదువు కొనసాగించలేకపో యారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐల్లో పలు పదవులు చేపట్టారు. 1986%-%98 మధ్య కాలంలో రాజ్యసభ ఎంపీగా, 2006%-%16 మధ్య ఎమ్మెల్యేగా కొనసా గారు. కేరళ విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 2012 నుంచి పొలిట్ బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు.

## బ్రిటన్ ఎంపీలతో అనుచిత ప్రవర్తన!

(మొదటి పేజీ తరువాయి)

వారిని అధికారులు అడ్డుకుని నిర్బంధించారు. అనంతరం కొంత సమయం తర్వాత వారిద్దరినీ విడిచిపెట్టారు. తమ భద్రతా దళాల కార్యకలాపాలను డాక్యుమెంట్ చేయడంతో పాటు తమపై వ్యతిరేకతను పెంచేందుకు ఆ ఎంపీలు వచ్చారని ఇజ్రాయెల్ ఆరోపించింది. అందుకే వారి రాకను అడ్డుకున్నట్లు తెలిపారు. సమాచారం లేకుండా ఇక్కడ వచ్చారు? అని ప్రశ్నించారు అధికారులు. దీంతో, ఇజ్రాయెల్ టెల్‌అవీవ్ చర్యను యూకే విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ తీవ్రంగా పరిగణించారు. ఈ నేపథ్యంలో డేవిడ్ లామీ స్పందిస్తూ..'ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన యూకే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోని ఇద్దరు ఎంపీలను అక్కడి అధికారులు నిర్బంధించారు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మా ఎంపీలతో వారు ఈ విధంగా వ్యవహరించడం సరికాదు. ఇదే విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని నా సహచరులకు స్పష్టం చేశాను. ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ, గాజాలో శాంతి నెలకొల్పడం వంటి అంశాలకు సంబంధించిన చర్చలపైనే మా ప్రభుత్వం దృష్టి సారిస్తోంది' అని తెలిపారు.

## దేశానికే తలమానికం

(మొదటి పేజీ తరువాయి)



వ్యూహాత్మకంగానే దూరంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. డీలిమిటేషన్‌పై ప్రజల్లో నెలకొన్న భయాందోళనలు తొలగించాలని ఆయన ఇప్పటికే ప్రధానమంత్రిని కోరారు. తమిళనాడులో రూ. 8,300 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. అనంతరం సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాముడు అందించిన సుపరిపాలన మన దేశ నిర్మాణానికి పునాది అని చెప్పారు. రాముడితో తమిళనాడుకు ఎంతో అనుబంధం ఉందంటూ సంగమ శకం నాటి సాహిత్యాన్ని ప్రస్తావించారు. శ్రీలంక నుంచి గత పదేళ్లలో 3,700 మంది తమిళ జాలర్లను వెనక్కి తీసుకొచ్చామని తెలిపారు. వీరిలో 600 మందిని గత ఏడాది కాలంలోనే తీసుకొచ్చినట్లు వెల్లడించారు. తమిళ మాధ్యమంలో వైద్య విద్య అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి సూచించారు. దీనివల్ల పేదలకు లబ్ధి కలుగుతుందన్నారు. తమిళనాడుకు ఇటీవల 11 నూతన మెడికల్ కాలేజీలు మంజూరు చేసినట్లు వివరించారు. తమిళ భాషను, సంస్కృతి సంప్రదాయాలు, వారసత్వాన్ని ప్రపంచంలో అన్ని మూలలకూ తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. తమిళనాడు నాయకుల నుంచి తనకు లేఖలు వస్తుంటాయని, కానీ, వాటిపై తమిళ భాషలో సంతకాలు ఉండడం లేదని నరేంద్ర మోదీ ఆక్షేపించారు. కనీసం తమిళ భాషలో సంతకాలు చేయాలని కోరారు. తమిళనాడు మత్స్యకారులు కష్టపడి పనిచేస్తారని ప్రధానమంత్రి ప్రశంసించారు. 'పీఎం మత్స్య సంపద యోజన' కింద తమిళనాడుకు గత ఐదేళ్లలో భారీగా నిధులు కేటాయించామని చెప్పారు. మత్స్యకారులకు ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సీవీడ్ పార్కులు, ఫిషింగ్ హార్బర్లు, ల్యాండింగ్ సెంటర్ల కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేస్తున్నామని ఉద్ఘాటించారు. తమిళనాడుకు నిధుల కేటాయింపులో ఎలాంటి వివక్ష లేదని తేల్చిచెప్పారు. 2014 కంటే ముందు పదేళ్లలో కేటాయించిన దాని కంటే గత పదేళ్లలో మూడురెట్లు ఎక్కువ నిధులు తమిళనాడుకు ఇచ్చామని వివరించారు.

రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక ప్రగతికి ఈ నిధులు ఎంతగానో తోడ్పడ్డాయని అన్నారు. నిధుల విషయంలో కొందరు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో తమిళనాడులో కోట్లాది మంది లబ్ధి పొందుతున్నారని స్పష్టంచేశారు. తమిళనాడుకు రైల్వే బడ్జెట్ ఏడు రెట్లు పెంచామన్నారు. రాష్ట్రంలో 2014 కంటే ముందు రైలు ప్రాజెక్టులకు ఏటా రూ. 900 కోట్లు మాత్రమే ఇచ్చేవారని, ఇప్పుడు ఏటా రూ. 6,000 కోట్లు ఇస్తున్నామని తెలియజేశారు. 2014 తర్వాత రాష్ట్రంలో కేంద్ర నిధులతో 4,000 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. ప్రధాని మోదీ రామేశ్వరంలోని రామనాథ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంప్రదాయ వస్త్రాలు ధరించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు శ్రీలంక నుంచి రామేశ్వరం చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. రోడ్డుకు ఇరువైపులా నిల్చొని ఆయనకు అభివాదం చేశారు. నినాదాలతో హోరెత్తించారు. నూతన పంబన్ వంతెనను ప్రారంభించిన అనంతరం మోదీ రామనాథస్వామి ఆలయానికి చేరుకున్నారు. అర్చకులు ఆయనకు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. హిందూ మహాసముద్రంలోని ప్రాచీన రామసేతును దర్శించుకోవడం ఒక గొప్ప ఆశీర్వచనంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ సంతోషం వ్యక్తంచేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టుచేశారు. "కొద్ది సేపటి క్రితమే శ్రీలంక నుంచి హెలికాప్టర్‌లో వస్తూ రామసేతును దర్శించుకున్నాను.

# ఆక్వా రైతాంగానికి అండగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతి మన దేశం నుంచి అమెరికాకు 2.55 అయ్యాయి. వీటిలో రొయ్యలే 92% వాటాను కలిగి ఉన్నాయి. అమెరికాకు రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత్‌పై 27% దిగుమతి సుంకం విధించిన కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతోంది. ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై 10% పన్ను మాత్రమే అమెరికా విధిస్తోంది. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ, వారికి అనుకూలంగా మారుతోంది. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77% కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ(సీవీడీ) భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలు కలుపుకొంటే ఈక్వెడార్‌కు, భారత్‌కు మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20% ఉంటుంది. ఈ కారణంగా అమెరికాకు వెళ్లే అన్ని ఎగుమతులపైనా ఈ భారం పడుతోంది. గతంలో వచ్చిన ఆర్డర్లకు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేసి కోల్డ్ స్టోరేజీలు, పోర్టుల్లో ఉన్నాయి. వీటిపై సుంకం భారం పడుతుంది. యూరోపియన్ యూనియన్‌లో భారత ఎగుమతిదారులు 50% తనిఖీ రేట్లు, 4-7% దిగుమతి సుంకంతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. వియత్నాం వంటి దేశాలు ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్- ఎఫ్‌టీఏ) కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను సమర్థవంతంగా ఆక్రమిస్తున్నాయి. వియత్నాం, థాయ్‌లాండ్, జపాన్ మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్‌ను కొనుగోలు చేసి, వాటిని ప్రాసెస్ చేసి, అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే నేడు తుది ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్సుల కారణంగా ఆ దేశాలు కూడా మనకు ఇచ్చిన ఆర్డర్లను రద్దు చేస్తున్నాయి. ఏపీలో శీతల గిడ్డంగులు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంట ఎక్కడ ఉంచాలో తెలియని గందరగోళ పరిస్థితిలో రైతాంగం ఉంది. 27% సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడం ఎగుమతిదారులు నిలిపివేశారు. ఈ పరిణామాలు ఏపీ ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేస్తున్నాయి. ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు.. ఇలా అందరికీ సమస్యలు వచ్చాయి' అని పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపి, సుంకాల నుంచి రొయ్యల ఉత్పత్తులను మినహాయింపు జాబితాలో చేర్చడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. 'సకాలంలో మీరు జోక్యం చేసుకుని, సమస్యను పరిష్కరించడం వల్ల ఆక్వా రంగంపై ఆధారపడి బతుకుతున్న లక్షలాది మంది జీవనోపాధిని కాపాడవచ్చు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## భూముల వేలాన్ని విరమించుకోవాలి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఒక రియల్‌ఎస్టేట్ దళారి మాదిరిగా ఆర్థిక ప్రయోజనాల గురించి ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి భూముల వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు 400 ఎకరాల భూమిని కాపాడేందుకు నిస్వార్థంగా చేపట్టిన ఆందోళన అద్భుతమని పేర్కొన్నారు. ఈ భూములను శాశ్వతంగా కాపాడుకునేందుకు ఐక్యపోరాటం చేద్దామని విద్యార్థులు, పర్యావరణవేత్తలను ఆదివారం బహిరంగ లేఖ ద్వారా ఆయన కోరారు. 50 ఏళ్లకుపైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని, కాంగ్రెస్ చెబుతున్న ఏకోపార్క్ కన్నాగొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిందిగా ఈ క్యాంపస్ నిలిచిందని తెలిపారు.

## HCU విషయంలో కాంగ్రెస్ ఇంచార్జ్ సూచనలేంటి?: బండి సంజయ్

కరీంనగం: సచివాలయంలో మంత్రుల కమిటీతో ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షీ నటరాజన్ సమీక్ష చేయడమేంటని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంజయ్ మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ అధిష్ఠానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రబ్బర్ స్టాంపులా మారారన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరుండాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధికారమని, కానీ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించడం.. సచివాలయంలో కాంగ్రెస్ నేత సమీక్ష చేయడం, హెచ్‌సీయూ భూముల వ్యవహారం వంటివి తెలంగాణలో పాలన భ్రష్టు పట్టిందనడానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ సొమ్మును దోచుకుని ఢిల్లీకి కప్పం కడుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిసను గెలిపించాలనుకుంటున్నాయని ఆరోపించారు. దేశద్రోహ ఎంఐఎం, దేశభక్త బీజేపీ మధ్య హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ జరుగుతోందని చెప్పారు.

# వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు



చిట్యాల క్రైమ్ మిర్రర్: శ్రీ రాముని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు చిట్యాల పట్టణంలో శివాలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణము ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ అనంతరం శ్రీ సీతారాముల దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు.రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని,అబద్ధం ఆడలేదు.ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయమని,ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఆలయ అర్చకులు వాసుదేవ శర్మ అర్చకతత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని శ్రీరామ నామస్మరణం తో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, శివాలయం చైర్మన్ రంగ వెంకన్న, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు,జడల చిన్న మల్లయ్య ఎద్దులపూరి కృష్ణ,తెరేటుపల్లి హనుమంతు,వనమా వెంకటేశ్వర్లు, ఇమ్మడి వెంకటేశ్వర్లు,ఎస్ కే ఇబ్రహీం, దాసరి వెంకన్న,దేశపాక రాజేష్, సల్ల రాజు, కొసనం అశోక్, కల్లెం నరసింహా ,అమ్మరోజు మదన్,తదితరులు పాల్గొన్నారు.

**పేరపల్లి గ్రామంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం**

చిట్యాల మండలం పేరపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి వెంకటేష్ గౌడ్, చైర్మన్ బూరుగు సత్తయ్య గౌడ్, డైరెక్టర్లు బూరుగు శివ గౌడ్,అంతటి యాదగిరి గౌడ్,అంతటి నరసింహ గౌడ్,అంతటి కిరణ్,వరుకుప్పల సుందర్,అంతటి మల్లేష్ గౌడ్, గుండు నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా సీతా రాముల వారి కళ్యాణం

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా స్థానిక చౌరస్తాలో రామాలయం ముందు ఘనంగా నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేసి పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వడ్డేపల్లి రాములు సాగర్, పంతులు పగిడిమర్రి శ్రీనివాస శర్మ, దేవరకొండ హరికృష్ణ, దేవాలయ కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పెద్ద రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు....

దేవరకొండ టౌన్ ఏప్రిల్ 06 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి..: దేవరకొండ పట్టణంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన పెద్ద దేవుని గుడిగా పిలిచే పెద్ద రామాలయం లో శ్రీరామనము వేడుకల్లో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవములు వేడుకలను ఆలయ ధర్మకర్త పగిడిమర్రి రఘురాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి రోజు ఉదయం నుండి ఆలయంలో పూజలు నిర్వహించి సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు.



## భీమ జ్యువెల్స్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణి





ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) : శ్రీ రామ నవమి సందర్భంగా భీమ జ్యువెల్స్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ భుక్య సురేందర్ అద్వర్యంలో పలు రామాలయం లలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంచినారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ భుక్య సురేందర్ చంద్రశేఖర్ మహేష్ కిషోర్ కార్తీక్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం

### లబ్దిదారునికి చెక్కు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 06(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం జనగాం గ్రామానికి చెందిన వెన్రెడ్డి శిశుపాల్ రెడ్డి కి మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 42000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జనగాం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి ఆధ్వర్యంలో లబ్ధిదారునికి అందజేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది అని అన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన,ప్రజా పాలన చేస్తుందని అన్నారు.సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,మంచాల దశరథ, బక్కతట్ల వెంకటేశం,తొలుపునూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలం దుబ్బతండా గ్రామానికి చెందిన రైతు మాలోతు బద్రు (60) ఆదివారం దుర్ఘటనవశాత్తు విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయారు. శ్రీనివాసనగర్ గ్రామ శివారులోని పొలంలో పచ్చగడ్డి కోసేందుకు వెళ్లిన ఆయన, బోరుబావి వద్ద పని చేస్తుండగా కొడవలి పొలం మోటర్‌కు విద్యుత్ సరఫరా అయ్యే తీగను తాకడంతో కరెంట్ షాక్‌కు గురయ్యారు.అతడి ఆచూకీ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా, మధ్యాహ్నం 3 గంటల సమయంలో మాలోతు బద్రు మృతదేహాన్ని మాలోతు బాలు అనే వ్యక్తి పొలంలో గుర్తించారు. వెంటనే మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై మృతుని కుమారుడు మాలోతు లచ్చుసాధ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## లక్కినేనిగూడెంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



చండూరు, క్రైమ్ మిర్రర్: లక్కినేనిగూడెంలో ఆదివారం శ్రీరామనవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం నిర్వహించి అనంతరం అనగాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ వ్యవస్థాపకులు బొక్క భీమ్ రెడ్డి మంజుల దంపతులు, చండూరు మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత-వెంకటేష్ యాదవ్ లతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామ యాదవ రెడ్డి మాజీ చైర్మెన్ చిలుకూరి శేఖర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, గౌరవ సభ్యులు కళ్ళెం సురేందర్ రెడ్డి, నల్ల కృష్ణయ్య, కారింగు శ్రీనివాసులు, చొప్పరి లింగయ్య, నల్ల యాదయ్య, పాశం వెంకట్ రెడ్డి, సింగపురం సంజీవరెడ్డి, కారింగు రాజు, కాసాల మాధవరెడ్డి, కారింగు సాయి, పాశం నర్సిరెడ్డి, చొప్పరి నరసింహ్మా ఎల్ఐసి, కళ్ళెం సైదుల్ రెడ్డి, చొప్పరి యాదయ్య, కారింగు చంద్రశేఖర్, జక్కలి నరేష్, సామ ప్రవీణ్ రెడ్డి, యాస అమరేందర్ రెడ్డి, పాశం శివారెడ్డి, సామ రాంరెడ్డి, కారింగు వినయ్, బస్సుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం





చండూరు, క్రైమ్ మిర్రర్: చండూర్ మున్సిపాలిటీలోని సీతారామ స్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకలో పాల్గొని స్వామివార్లకు పట్టువస్త్రాలు తలంబ్రాలు సమర్పించి, మరియు దేవస్థాన అభివృద్ధికి 1,10,000 (లక్ష పదివేల రూపాయలు) చండూర్ మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ప్రకటించారు. కళ్యాణ అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో లక్ష్మణ్ దొరవారు, రాజు దొరవారు, అన్నెపర్తి శేఖర్ , గుంటి వెంకటేశం , పులిపాటి ప్రసన్న , జూలూరి శ్రీను , జూలూరి ఆంజనేయులు , రావిరాల నగేష్ అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## బాబుల్ రెడ్డీ నగర్ హనుమను దేవాలయం లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాములు కల్యాణం నిర్వహణ





గండిపేట్: (క్రైమ్ మిర్రర్ ) బాబుల్ రెడ్డీ నగర్ హనుమను దేవాలయం లో శ్రీ సీతారాములు కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ శుభ కార్యానికి సంబంధించి, ఉదయం 6 గంటలకు రామ హెూమం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రముఖ పండితుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వివాహముద్రణ కార్యక్రమం ఘనంగా జరిపించారు. సీత రాముల ఆశీర్వాదాలను స్వీకరించారు. సీతారాముల కల్యాణం పట్ల భక్తులు విశేషమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చండూరు, క్రైమ్ మిర్రర్: భారతీయ జనతా పార్టీ 45 వ వార్షికోత్సవం సందర్భంగా చండూరు మండలంలోని బోడంగిపర్తి గ్రామంలో చండూరు మండల పార్టీ ఆధ్వర్యంలో నూతన జెండావిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు మాట్లాడుతూ అంత్యోదయ మరియు ఏకాత్మత మానవతావాద సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని, పేద ప్రజల సమస్యలను తీర్చే పార్టీ బీజేపీ మాత్రమేనని, కార్యకర్తలు అత్యున్నత శిఖరాలను అధిరోహించేది కేవలం బీజేపీలో మాత్రమే సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నల్గొండ జిల్లా కార్యాలయ కార్యదర్శి పాశం శ్రీనివాస్ రెడ్డి,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బరిగెల లింగస్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వరికుప్పల గిరి, జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, బూత్ అధ్యక్షులు కటుకూరి రామలింగం, సరికొండ సైదులు, ఆవుల అశోక్ యాదవ్, నిమ్మల వెంకన్న, యువ మోర్చా నాయకులు ఇడికూడ మోహన్, బూత్ ప్రధాన కార్యదర్శి సరికొండ సైదులు, నాయకులు దోటి శ్రీనివాస్, సాగర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు..



## చండూరు మున్సిపాలిటీ అంగడిపేటలో పూజలు

చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు మున్సిపాలిటీ అంగడిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రాములవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.జంటలు నేలపట్ల కుమార్ దంపతులు,నేలపట్ల శ్రీధర్ దంపతు గ్రామ పెద్దలు మాజీ సర్పంచు నల్లగంటి మల్లేశం, సిలివేరు బిక్షపతి, శేఖర్,పెద్దగాని నకిరేకంటి లక్ష్మయ్య ,లక్ష్మయ్య, గండు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తమ్మర లో ఘనంగా సీతారాముల కల్యాణ మహెూత్సవం.





**కోదాడ : ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్). :** కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర బండ పాలెం గ్రామ రామాలయం రెండో భద్రాద్రి గా పేరుంది నటువంటి దేవాలయం నందు సీతారాముల స్వామి వారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ బత్తినేని వేణు ఆధ్వర్యంలో ఆలయ సన్నిధిలో నిర్వహించినటువంటి సీతారాముల కల్యాణ మహెూత్సవాన్ని కనులారా చూసి తిలకించడానికి భక్త జనం అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం చూసి ఆనందించారు. అనంతరం దేవాలయం సన్నిధిలో అన్నదాన కార్యక్రమం మరియు తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ. సీతారాముల కళ్యాణ మహెూత్సవానికి దాతలుగా సహకరించినటువంటి వారు ముందుండి కళ్యాణాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయం ఈఓ చలపతిరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ వార్డ్ కౌన్సిలర్లు సామినేని నరేష్, సామినేని రమేష్, బత్తినేని హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## మత సౌహార్ధానికి ప్రతీకగా ఉట్లపల్లి మస్జీద్‌లో శ్రీరామనవమి ప్రసాదం తయారీ

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా మతసౌభ్రాత్రతను చాటే విధంగా ఒక అరుదైన సంఘటన జరిగింది. గ్రామంలోని మస్జీద్‌లో ముస్లిం సోదరులు ఆదివారం రామనవమి ఉత్సవాలకు సంబంధించిన ప్రసాదాన్ని స్వయంగా తయారు చేశారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) కూడా పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి స్వయంగా ప్రసాదం తయారు చేయడంలో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మన దేశ గొప్పతనమే మతాలు భిన్నమైనా మనం అందరం మానవత్వం పేరుతో ఒక్కటిగా జీవించగలగడమే," అన్నారు. రామనవమికి మతాలకతీతంగా ముస్లింలు చేస్తున్న సేవను ఆయన అభినందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. ప్రజలందరూ ఇలాంటి స్నేహపూర్వక సంబంధాలను అలవర్చుకోవాలని, అన్నదమ్ముల్లా జీవించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.





## దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ విజయాలు ఖాయం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్): దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రధాని నరేంద్రమోదీపై విశ్వాసంతో ప్రజలు బీజేపీని అఖండ మెజార్టీతో గెలిపిస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాటేదాన్, టీఎన్‌జీవోస్ కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బీజేపీ జెండాలను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల హరియానా, ఢిల్లీ, మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిందన్నారు. అందుకు మోదీ అవినీతిరహిత పాలన కొనసాగించడమే నిదర్శనం అన్నారు. దేశ చరిత్రలోనే మూడుసార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నరేంద్రమోదీ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకంతోనే బీజేపీని గెలిపిస్తున్నారన్నారు. బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా ఉంటూ బీజేపీ సిద్ధాంతాలు, నరేంద్రమోదీ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో సీతారాముల కళ్యాణ మహెూత్సాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీలో శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయ. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. స్కైలా అపార్ట్‌మెంట్‌లో జరిగిన కళ్యాణ మహెూత్సవంలో, వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్కాపూర్ రోడ్డు నెంబర్ 25లోని ఎంజీ పార్కులో, తిరుమల హిల్స్ గోల్డెన్ టెంపుల్‌లో, పైపులైన్ రోడ్డు మణికొండ క్వార్టర్స్ హనుమాన్ దేవాలయంలో, ఎంప్లాయిస్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో, అంజలి గార్డెన్ ఆంజనేయ స్వామి ఆలయంలో, పంచవటి కాలనీ శ్రీ సీతారామాలయ స్వామి దేవాలయంలో, ఎల్ఐసీ కాలనీ శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి ఆలయం తదితర ప్రాంతాల్లో నిర్వహించిన సీతా సమేత కోదండ రాముని ఆశీర్వాదములు పొందడం జరిగడింది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, ముత్తంగి లక్ష్మయ్య, సంగం శ్రీకాంత్, రామసుబ్బారెడ్డి, కిరణ్ యాలాల, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మీ, బుద్దోలు బాబు, భానుచందర్, సుమనళిని, మహేందర్, బొడ్డు శ్రీధర్, తిరుపతి, మనేష్, శేఖర్, బిందు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

చండూరు, క్రైమ్ మిర్రర్: చండూర్ మండలం చామలపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా ఘనంగా సీతా రామచంద్ర స్వామి కల్యాణ మహెూత్సవం నిర్వహించారు..ఇట్టి కార్యక్రమానికి చామలపల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టు పక్క మండలాల నుండి శ్రీరామ భక్తులు.. మహిళలు.. అధిక సంఖ్యలో పాల్గొని స్వాముల వారి కల్యాణన్ని విక్షించారు.. అనంతరం చామలపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పూర్వ విద్యార్థులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ నేర్లకంటి సురేష్ కుమార్ సాగర్ మాట్లాడుతూ శ్రీరామ నవమి రోజు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఇట్టి కళ్యాణానికి దినదినాభివృద్ధి చెందుతున్నట్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషం కలిగిస్తుంది..ఇక్కడ సీతారామచంద్రస్వామి స్వయంగా కొండపై నిలవడం విశేషం.. అలాగే కొండపై శివాలయం. కోనేరు.. అఖండ దీపారాధన చాలా ప్రసిద్ధి చెందినవని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు నేర్లకంటి రవికుమార్ సాగర్ పెందోట వెంకటయ్య. వడ్డె శేఖర్ రెడ్డి.గ్రామ పెద్దలు యల్లండ శ్రీనివాస్ రెడ్డి , ముదిగొండ ఆంజనేయులు.. మర్ల రమేష్.. కాటం సాయిలు..దేవేందర్.. రాంబాబు.. రాసాల మోహన్.. ఆంజనేయులు..తదితరులు పాల్గొన్నారు

## మార్కండేయ నగర్ లో ఘనంగా శివ పంచాయతన దేవాలయం మూడవ వార్షికోత్సవం

### ఘనంగా సీతారాముల కల్యాణ మహెూత్సం

### వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



**గండిపేట్ : క్రైమ్ మిర్రర్):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ శ్రీ శివ పంచాయతన స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచి దేవత మూర్తులకు విశేష అభిషేకాలు నిర్వహించి... వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. దేవతమూర్తుల అలంకరణ అనంతరం హెూమం, పూర్ణాహుతి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గద్దె కృష్ణ మాట్లాడుతూ....స్వామికి అర్చనా, అభిషేకాలు, హెూమం చేయడం జరిగిందని కావున భగవంతుడు మరియు గ్రామస్తులందరినీ ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండే విధంగా చూడాలని, కాలనీ ప్రజలందరూ అభివృద్ధి చెందుతూ ఐక్యంగా ఉండాలని అన్నారు. పూజ కార్యక్రమాలలో గద్దె యాదగిరి, పగిడిమర్రి సూర్యనారాయణ,ఏర్వ సత్యనారాయణ,తిరునగర్ గోపాల్, వర్కాల చందు, మునగపాటి విష్ణు, కోటా శ్యామ్, కైర కొండా శంకర్, కోట పవన్, భాస్కర్, మల్లేష్, మధు గౌడ్, ధనంజయ్, నవీన్,చింటూ రెడ్డి, అరుణ్ రెడ్డి, శివా, శశిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా సీతారాముల కళ్యాణం**

కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇవాళ జరిగిన సీతారాముల వివాహ వేడుకను భక్తులు కనులారా వీక్షించి, తన్మయత్వం పొందారు. ఏటా కాలనీ వాసులమంతా కుల, మతాలకు అతీతంగా కల్యాణోత్సవం జరుపుకుంటామని అసోసియేషన్ సభ్యులు ? తెలిపారు.




# సీతారాముల సేవలో ఐతగోని యాదగిరి గౌడ్..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ఆత్మ సంతృప్తి, జీవిత ఆనందం కేవలం భగవంతుని ఆరాధనతోనే కలుగుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు..తాను పుట్టిన ధర్మ సంక్షేమం కోసం మనుషులు ఎంతో కొంత భగవంతుడి సేవ కోసం ఉపయోగించాలి.. అలాంటి సేవా కార్యక్రమాన్నే ఇందుర్తి గ్రామానికి చెందిన ఐతగోని యాదగిరి చేశారు.. శ్రీరామ నవమి సందర్భంగా సీతారాములు, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలను ఆలయానికి వితరణ చెయ్యడమే కాకుండా, ఆంజనేయ స్వామి ఆలయ పైకప్పును నిర్మించారు. భగవంతుడిపై యాదగిరి గౌడ్ కి ఉన్న భక్తి, ప్రజల శ్రేయస్సు కోసం ఆయన చేసిన సేవా దృక్పదాన్ని ప్రజలు కొనియాడారు.. తాను పుట్టిన గ్రామపరిధి ప్రజలకు తన వంతు ఏదో ఒక రకమైన సేవా కార్యక్రమాలు యాదగిరి గౌడ్ చేస్తున్నాడు. ఆయన చేసిన సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, నాయకులు ఆయనను దైవ సన్నిధిలో సన్మానించారు.. అనంతరం కుంభం మదన్ రెడ్డి అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నాగబండి నర్సింహా, ఐతగోని రఘు, తాజా మాజీ ఎంపిటిసి



ఊరిపక్క సరితనాగేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చెరుకు లింగం గౌడ్, గణేష్ గౌడ్, వనం యాదయ్య, పులి నర్సింహా, సీపీఎం నాయకులు ఎర్పుల యాదయ్య, దొడ్డి శ్రీను, శివ గౌడ్, యాసినా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# బిజెపి 45 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సంస్థాన్ నారాయణపుర్,ఏప్రిల్.06(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు జెండా ఆవిష్కరించడం జరిగింది. మండలంలోని 98వ బూతు, మల్లారెడ్డిగూడెం,అల్లం దేవి చెర్వు ఆయా గ్రామాల బూతుల అధ్యక్షులు గ్రామాలలో జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ 1980 మొదలైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం నరేంద్ర మోడీ నాయకత్వంలో వరుసగా మూడుసార్లు గెలిచి గత 11 సంవత్సరాలుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్షంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా నాయకులు వంగరి రఘు, దాసోజు వెంకటాచారి,సంపతి సుధాకర్, ఉష్కగుల గిరి, నందగిరి జగత్, బండమీద కిరణ్, కూకుడాల మహేందర్ రెడ్డి, సుర్వి వెంకటేష్, భూస శ్రీను, ఎలిజాల శ్రీను, నర్రి నరసింహ, నెల్లికంటి శ్రీశైలం, గుడూరు మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పలు గ్రామాలలో ఘనంగా భాజపా 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి

### మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత ఆధ్వర్యంలో ఆదివారం చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాలలో బూత్ అధ్యక్షులచే బీజేపీ జెండాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాజపా అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ తీసుకువచ్చినటువంటి పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, చినుకని మల్లేష్ యాదవ్, బాతరాజు సత్యం, బాతరాజు సాయిలు, శాగ చంద్రశేఖర్ రెడ్డి, సప్పిడి లింగారెడ్డి, కంది లక్ష్మారెడ్డి, పొట్టబత్తిని నరేష్, రాపోలు సోమశేఖర్, వనం సురేందర్, కైరంకొండ పాండు, అల్మాస్పేట గౌతమ్, వర్కాల రఘురాం, కర్నాటి విటల్, జెల్ల పాండు , జెల్ల విజయ్ కుమార్, వర్కాల రఘురాం, చిలువేరు రమాశంకర్, గడ్డం విశ్వనాథ్ బాబు, కొయ్యడ స్వామి గౌడ్, ఇమ్మడి ఈశ్వర్, పిస్కే సంజీవ, వర్కాల సాయికుమార్, గుర్రం శ్రీను, వర్కాల చంద్రమౌళి, ఊదరి ప్రసాద్, లవ కుమార్, సుధాకర్, తుకారం, గిరీష్ శ్రీకాంత్ పాలకూర్ల జంగయ్య గౌడ్, దిండు భాస్కర్, శాగ సంజీవ రెడ్డి, మార్గం వెంకటేష్, నాటి శివ, తొర్పునూరి దయాకర్, సంతోష్ కుమార్, కొంగరి వేణు, కంది దాన్ రెడ్డి, సుర్కంటి రవీందర్ రెడ్డి, కంది మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, కంకల భాస్కర్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నంచర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవం

క్రైమ్ మిర్రర్ పెగడపల్లి : సుందర మూర్తి, సుగుణాభిరాముడు, ఆదర్శప్రాయుడు, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం, నంచర్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం అశేష జనవాహిని మధ్య వేదమంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.

# శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత రామకోటి పుస్తకాల పంపిణీ....





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుం నగర్ లో ఆంజనేయస్వామి ఆలయంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బచ్చు మౌనిక ఆంజనేయులు సహకారంతో రామకోటి పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్, సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ హాజరై రామకోటి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ వేసవికాలంలో చిన్నారులలో దైవభక్తిని పెంపొందించడానికి శివాజీ యూత్ అసోసియేషన్ చేసిన ప్రయత్నాన్ని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు శివకుమార్ గన్నారం, సతీష్ షిండే, ఆంజనేయులు గుప్తా, బాచు మౌనిక, వీరేష్, శ్రీ సాయిలు, యశ్వంత్, కూర రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చేయూత



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మండాది సత్తయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.నిరుపేద కుటుంబానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం ఆదివారం మృతుని కుటుంబానికి 7116 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమం లో యువజన సంఘం అధ్యక్షుడు కారింగుల రవీందర్ గౌడ్ ఉపాధ్యక్షుడు మడ్డి శ్రావణ్ గౌడ్ సభ్యులు పరికేపల్లి సునీల్ గునిగంటి మనోహర్ మడ్డి సందీప్ మన్నెం శ్రీకాంత్ రాము కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత అయిన కంది కంటి సిద్ధారెడ్డి మానవత్వాన్ని చాటారు. దాదాపు మూడు సంవత్సరం నుంచి వేసవిలో ప్రజలకు మజ్జిగతో పాటు మంచి నీటిని అందించి ఆయన మానవత్వాన్ని చాటుకున్నారు**

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### రామ నామ స్మరణలతో మారుమోగిన భద్రాద్రి..






క్రైమ్ మిర్రర్ శంషాబాద్ భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 06 : జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి రాములోరి కల్యాణ వేడుక ఆదివారం భద్రాచలం లో కనుల పండుగగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు. లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత కళ్యాణ మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్ఛారణల నడుమ కళ్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.కల్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిఙ్ఞాన శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు. కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జిలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు. రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి సందర్భంగా




కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి సోమవారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది. మిథిలా స్టేడియానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉప ఉప ముఖ్యమంత్రి మల్లుశ్రీమతి బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ. మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు. పాల్గొన్న దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్. ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు. స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణ హై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు. పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్ ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పట్టిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేసింది.




# భూధాన్ పోచంపల్లి పట్టణ, మండలంలోని రైతాంగానికి వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలి

**రైతాంగానికి ఇచ్చిన ప్రభుత్వ హామీలను అమలు చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

భూధాన్ పోచంపల్లి, ఏప్రిల్ 06(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా భూధాన్ పోచంపల్లి పట్టణ, మండలంలోని రైతాంగానికి వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని, ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం సిపిఎం పోచంపల్లి పార్టీ కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం పట్టణ కమిటీ సభ్యురాలు బేతి కమలమ్మ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము 2024 వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని, యాసంగి పంట కోతకు వచ్చినా నేటికీ భూదాన్ పోచంపల్లి పట్టణం, మండలంలోని రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోవడం చాలా ధారణమని అన్నారు. రైతులు అనేక రకాలైన అప్పులు చేసి పంటకు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే మూసీ జల కాలుష్యంతో అనేక రోగాలతో సరిగా పంట పండగ, పండిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి ఎల్లక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వము పోచంపల్లి పట్టణ మండల రైతాంగ మీద ఎందుకు ఇంత వివక్షత చూపుతున్నది నర్సింహ ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము రాష్ట్రంలో కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని కానీ మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆ ప్రస్తావనేలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రుణమాఫీ కాని రైతులందరికీ రుణమాఫీ చేయాలని, నాణ్యతలేని కల్తీ విత్తన వ్యాపారాన్ని అడ్డుకొని నాణ్యత గల విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందించాలిని నర్సింహ సూచించారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, బెతి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం

**కన్నుల పండగ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం**





చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలం, నేరడ గ్రామంలోని ఆండాళ్ శ్రీ ఆల్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో 58వ శ్రీరామనవమి సందర్భంగా, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాపని జనార్ధన్, ముషం శ్రీనివాస్, ఆనందం కృష్ణయ్య, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ 1997-98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు అందరు కలిసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, హరికృష్ణ, రోజా రాణి ధనలక్ష్మి, సునీత మిగతా మిత్రులందరూ పాల్గొన్నారు.

# సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో కూర్చొని భోజనం చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల

గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండలం మాసాన్ పల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా సన్న బియ్యం లబ్ధిదారుని కుటుంబంతో కలసి వారి ఇంట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఇంట్లో మహిళలను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేద ప్రజలకు అందిస్తున్న సన్నబియ్యం ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అండెం సంజీవరెడ్డి, ద్యాప కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలూరి రామ్ రెడ్డి, డాక్టర్ వేంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# అధ్వాన రోడ్డు.. వాహనదారులకు తప్పని తిప్పలు..

**చౌటుప్పల్ నుంచి సంగెం వరకు రెండు వరుసల రోడ్డు నిర్మాణం చేపట్టాలి**

**డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్**

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్**

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రం నుంచి సంగెం గ్రామం వరకు రెండు వరుసల రోడ్డు నిర్మాణం చేపట్టాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ చిన్నకొండూరు గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. చౌటుప్పల్ నుంచి సంఘం మీదుగా నిత్యం భువనగిరి కి వెళ్లే రహదారి గుంతల మయంగా మారి నిత్యం వాహన ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. డబల్ రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు కు ఇరువైపులా గుంతలు తీసి వదిలేసిన పరిస్థితి ఉందని తక్షణమే చౌటుప్పల్ నుంచి భువనగిరి కి వెళ్లే రహదారి ని డబుల్ రోడ్డు గా విస్తరించి నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. డబల్ రోడ్డు పనులను ప్రారంభించని యెడల ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని




హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గండని లక్ష్మీపతి, నరేష్, ఎస్ఎఫ్ఐ గ్రామశాఖ కార్యదర్శి చింతల మణికంఠ, నాయకులు మేకల అభి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం





క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణం, మండలంలోని వివిధ ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని అనేక ఆలయాల్లో జరిగిన కళ్యాణోత్సవాల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరు బాలు, పొదిల శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, సిద్దు నాయక్, మాజీ కౌన్సిలర్ రేపాల పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారు పూజలు చేసి, పల్లకీ సేవలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానాన్ని అందించారు. రైల్వే కాలనీ శ్రీ సాయిదత్త ఆశ్రమంలో ఉదయం శ్రీ సీతారాముల విగ్రహాలను ప్రకాశ్‌నగర్, గణేష్‌నగర్‌లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం ఆలయ అర్చకులు అజయ్ త్రిపాఠి, అజయ్ పాటక్‌ల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం శోభాయమానంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, ఇతర కమిటీ సభ్యులు పురుషోత్తం, ఒంగోలు వెంకటేశ్వర్లు, జానకిరాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, అరుణ, భాగ్యలక్ష్మి, సీత, శ్రీలత, శారద, కళ్యాణి, భవాని, సుకన్య, రమరమాదేవి పాల్గొన్నారు. పట్టణంలోని మెయిన్ బజార్ రామమందిరంలో కూడా కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. పది రోజుల పాటు నిత్య పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. అదేవిధంగా సీతారాంపురం రామమందిరం, శాబునగర్, బంగారుగడ్డ, రామచంద్రగూడెం, చైతన్యనగర్, శాంతినగర్, సంతోష్‌నగర్, అశోక్‌నగర్, రవీంద్రనగర్, వాసవీ కాలనీ, వాసవీనగర్, ఎన్ఎస్పీ క్యాంపు, హనుమాన్‌పేట, ఈదులగూడ తదితర ప్రాంతాల్లో కూడా కళ్యాణోత్సవాలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గణేష్ మార్కెట్ నేతాజీ కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో 47వ శ్రీ సీతారామ స్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ అధ్యక్షుడు ఆహ్మద్ చౌస్, కార్యదర్శి సుంకు శ్రీను, నరేందర్ బాబు, నర్సింగరావు, పందిరి సత్యం, చౌదరి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కల్లేపల్లిలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ కే. శంకర్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## బండ్లగూడలో శ్రీరామనవమి వేడుకలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో కుటుంబాలతో కలిసి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి బీజేపీ పెద్దపీట వేస్తుంది

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



గండిపేట్(క్రైం మిర్రర్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు సులిగె వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డిలు హజరైయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, సుధాకర్, విజయ్‌కుమార్, నల్లింగ్ రమేష్, జయానంద్‌రెడ్డి, రావుల జగన్, సిద్ధేశ్వర్, పొట్ట హరినాథ్, పి.వెంకట్‌రెడ్డి, కిట్టు, రాజు, శ్రీకాంత్, భరత్, విజయ్, స్వామి, సాయియాదవ్, అరుణ్, శివ, శేఖర్, అనిల్, సరిత, స్టార్ చిన్న, బాలకృష్ణ, అనురాధ, భరత్, అఖిల్, విజయరెడ్డి, కృష్ణవేణి, గాయత్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకోని వ్యక్తి ఆత్మహత్య





గండిపేట్(క్రైం మిర్రర్): భార్యభర్తతో గోడవపడి ఓ భర్త ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం శాస్త్రీపురం కింగ్స్ కాలనీకి చెందిన అబ్దుల్ వహీద్, భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నాడు. తరచు భార్యభర్తల మధ్య గోడవలు జరుగుతున్నాయి. గత మూడు రోజుల క్రితం మళ్లి వీరి గోడవ జరగడంతో భార్య పిల్లలను తీసుకోని పుట్టింటికి వెళ్లిపోయింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో మద్యం మత్తులో ఫ్యాన్‌కు ఉరి వేసుకోని అబ్దుల్ వాహిద్ ఫ్యాన్‌కు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హైదర్షాకోట్ లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం



గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ హైదర్షాకోట్‌లోని శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవాల్లో కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు చుట్టు పరిసరాల వివిధ కాలనీ వాసులు అందరూ పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం వచ్చిన భక్తులందరికి అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు.

## మణికొండ మర్రి చెట్టు సర్కిల్ వద్ద బీజేపీ ఆవిర్భావ వేడుకలు



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మణికొండ మర్రిచెట్టు సర్కిల్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డిలు పాల్గొని జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు సి.బీరప్ప, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు జై సిద్ధప్ప, మాజీ వార్డు సభ్యులు కె. సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎం.రాఘవరెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జి.వినోద్, మణికొండ మున్సిపాలిటీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు శంకర్, జిల్లా ఓబీసీ మోర్చా సభ్యులు బి.శివకుమార్, ఈ.నర్సింగ్‌రావు, బి.శివకుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అప్పల అనితదేవి, మాజీ కోఆప్షన్ సభ్యులు జె.లక్ష్మీ, వై.యాదయ్య, మధు, కృష్ణ, సతీష్, బాలకృష్ణ, శంకర్, ఏ.రాములు, ఎన్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పాయిపల్లి గ్రామంలో పట్టపగలు చోరీకి పాల్పడిన దుండగులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామంలో పట్టపగలు మిట్ట మధ్యాహ్నం గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఏంకంటి నర్సమ్మ (65) ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె పై దాడి చేసి మెడలో ఉన్న మూడు తులాల బంగారాన్ని దొంగలు తీసుకువెళ్లారు. ఆమె గొంతు పై స్క్రూ డ్రైవర్ బుజ్జి గొంతును నొక్కడంతో గట్టిగా కేకలు వేయడంతో దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. ఆమె భర్త ఏంకంటి బాలయ్య గ్రామంలో ఆంజనేయ ఆలయంలో జరిగే శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణానికి వెళ్లాడు. ఆ కార్యక్రమాన్ని ముగించుకొని ఇంటికి వచ్చేసరికి బాలయ్య భార్య నర్సమ్మ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అది గమనించిన భర్త వెంటనే కుల్కచర్ల పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. గాయాల బారిన పడిన నర్సమ్మను చికిత్స కోసం అంబులెన్స్ లో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నగరానికి పంపించారు. బాధితురాలు భర్త బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇంకా పూర్తి వివరాలను తెలియాల్సి ఉంది అని ఎస్సై అన్వేష్ రెడ్డి తెలిపారు.

## పాంబండ ఆలయంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్లికిచర్ల గ్రామంలో శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వైభోగం జరిగింది. దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,దేవాలయ కార్యనిర్వాహణాధికారి జి బాలనర్సయ్య ఆధ్వర్యంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు బండవెల్కి చర్ల గ్రామానికి చెందిన ఉప్పు పల్లవి,వీరేశం దంపతులు అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి,దేవాలయ అర్చకులు పాండు శర్మ,వివిద గ్రామాలకు చెందిన భక్తులు, ప్రజలు తదుతరులు పాల్గొన్నారు.

## నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీలోని నవ జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం నుంచి పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు శ్రీ రామనవమి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలుఉ అందజేశారు. రామచంద్రుని ఆశీస్సులు ప్రతి కుటుంబ సభ్యులకు ఉండాలని ప్రజలంతా ఆనందోత్సవాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నవజ్యోతి యువజన సంఘం సభ్యులు, మున్సిపాలిటీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలుగులో మాత్రమే కాదు..



%తెలుగు సినీ పరిశ్రమలో తెలుగు అమ్మాయిలని తక్కువ చేసి చూస్తారు. ముఖ్యంగా తెలుగమ్మాయిలకు హీరోయిన్ ఛాన్సులు ఇవ్వరనే భావన చాలా మందిలో ఉంది. కానీ హార్డ్ వర్క్, డెడికేషన్ ఉంటే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు అని కొంతమంది తెలుగమ్మాయిలు ఎప్పటికప్పుడు ప్రూవ్ చేస్తూనే ఉన్నారు. అలాంటి వాళ్లలో అనన్య నాగళ్ల ముందు వరుసలో ఉంటారు. సాఫ్ట్ వేర్ ఇంజినీర్ అయినా అనన్య.. కెరీర్ ప్రారంభంలో 'షాదీ' వంటి షార్ట్ ఫిల్మ్ లో నటించి నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు.ఆ తర్వాత 'మల్లేశం' మూవీతో ఆమె సినీ ప్రస్థానం మొదలైంది. ఆ సినిమాలో చక్కని కట్టు బొట్టుతో కనిపించి అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించింది. వెంటనే 'ప్లే బ్యాక్' అనే సినిమాలో మరో వైవిధ్యమైన పాత్రలో నటించింది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన 'వకీల్ సాబ్' సినిమాలో నటించే ఛాన్స్ దక్కించుకున్నారు. అనంతరం 'తంత్ర' 'పొట్టేల్' 'బహిష్కరణ'(వెబ్ సిరీస్) ' శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' వంటి సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించారు. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం అనన్య స్మాల్ స్కేల్ వుమెన్ సెంట్రిక్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారు. అనన్యతో రూ.5 కోట్ల బడ్జెట్లో లేడి ఓరియంటెడ్ సినిమాలు చేస్తే అవి ఈజీగా మార్కెట్ అవుతున్నాయి. 'తంత్ర' 'పొట్టేల్' 'బహిష్కరణ' 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' వంటివి ఓటీటీలో మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. ముఖ్యంగా 'తంత్ర' హిందీ వెర్షన్ జియో హాట్ స్టార్‌లో టాప్ -2 లో ట్రెండ్ అవుతుండగా.. 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' అయితే అమెజాన్ ప్రైమ్ వీడియోలో దేశ వ్యాప్తంగా ఇప్పటికీ టాప్- 5లో ట్రెండింగ్‌లో ఉంది. ఇకపై దర్శకనిర్మాతలు రూ.5 కోట్ల బడ్జెట్లో తీసే లేడి ఓరియంటెడ్ సినిమాలకు అనన్య నాగళ్ల బెస్ట్ ఆప్షన్ భావిస్తున్నారు. తెలుగమ్మాయి అనన్య ఇప్పుడు ఏకంగా బాలీవుడ్ డెబ్యూ ఇవ్వడానికి కూడా రెడీ అయిపోయారు. ఆమె మెయిన్ రోల్‌లో ఒక హిందీ ప్రాజెక్టు కూడా రూపొందుతుంది.



## కొత్త సినిమా ప్రకటించిన నిహారిక..

నిర్మాతగా ప్రేక్షకులకు విభిన్నమైన కథలను అందించాలనుకుంటున్నారు నటి నిహారిక (Niharika). పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ వేదికగా ఆమె ఇప్పటికే 'కమిటీ కుర్రోళ్ళు' (committee kurrollu) చిత్రాన్ని నిర్మించారు. నిర్మాతగా తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా తన బ్యానర్‌లో రూపొందనున్న కొత్త సినిమా విశేషాలు పంచుకున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రెండో ప్రాజెక్ట్‌గా ఇది సిద్ధం కానుంది. సంగీత్ శోభన్ హీరోగా ఈ సినిమా రూపొందనుంది. మానసా శర్మ దర్శకత్వం వహించనున్నారు. త్వరలో ఈ సినిమా షూట్ మొదలు కానుంది. ఇదే ఏడాదిలో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ ఫొటో షేర్ చేసింది. మరోవైపు, సంగీత్ హీరోగా నిహారిక నిర్మిస్తోన్న రెండో ప్రాజెక్ట్ ఇది. గతంలో వీరిద్దరి కాంబోలో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' అనే వెబ్ సిరీస్ తెరకెక్కింది. మధ్య తరగతి కుటుంబం నేపథ్యంలో రూపొందిన ఈ సిరీస్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.



## పెళ్లి వార్తలపై యాంకర్ ప్రదీప్ క్లారిటీ

హైదరాబాద్: బుల్లితెర వేదికగా ప్రసారమయ్యే ఎన్నో కార్యక్రమాలకు హోస్ట్‌గా వ్యవహరించి తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు ప్రదీప్ మాచిరాజు (Pradeep Machiraju). ఆయన పెళ్లి గురించి గత కొన్ని రోజులుగా నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఓ ప్రజాప్రతినిధితో ఆయన పెళ్లి జరగనుందని ఇటీవల వార్తలు వచ్చాయి. ఆయా కథనాలను ఉద్దేశించి తాజాగా ప్రదీప్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సమయం వచ్చినప్పుడు తాను పెళ్లి చేసుకుంటానని అన్నారు. ''పెళ్లికి సంబంధించి ఏమీ ప్లాన్ చేయలేదు. జీవితంలో సెటిల్ కావాలనుకున్నా. నాకంటూ కొన్ని డ్రీమ్స్, టార్గెట్స్ ఉన్నాయి. ముందు వాటిని సాధించాలని నిర్ణయించుకున్నా. అవి కాస్త ఆలస్యం కావడంతో మిగిలిన విషయలు కూడా కాస్త టైమ్ పడుతూ వచ్చాయి. కాకపోతే, అవన్నీ సరైన సమయానికే పూర్తి అవుతాయని నమ్ముతున్నా'' అని ప్రదీప్ తెలిపారు. అనంతరం రాజకీయ నాయకురాలితో తన పెళ్లి అంటూ జరిగిన ప్రచారంపై మాట్లాడుతూ.. ''ఆ వార్తలు నేనూ విన్నా. అంతకుముందు రియల్ ఎస్టేట్ కుటుంబానికి చెందిన అమ్మాయితో పెళ్లి అన్నారు. త్వరలో క్రికెటర్‌తో పెళ్లి అంటారేమో. అవన్నీ సరదా ప్రచారాలు మాత్రమే'' అని బదులిచ్చారు.

## 'స్పిరిట్'లో యాక్ట్ చేస్తున్నారా..?: రాంగోపాల్ వర్మ సమాధానమిదే

ప్రభాస్ (Prabhas) హీరోగా సందీప్ రెడ్డి వంగా (Sandeep Reddy Vanga) దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం 'స్పిరిట్' (Spirit). ఈ చిత్రానికి సంబంధించి ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ (Ram Gopal Varma) నటించనున్నారంటూ గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై తాజాగా ఆర్జీవీ స్పందించారు. అందులో ఎలాంటి నిజం లేదని చెప్పారు. ''ఆయా కథనాల్లో నిజం లేదు. ఈ విషయం గురించి సందీప్ ఇప్పటివరకూ నాతో ఎప్పుడూ మాట్లాడలేదు. ఆ ప్రాజెక్ట్‌కి సంబంధించిన విషయాలు కూడా నాకు పెద్దగా తెలియవు. అశ్వనీదత్, ప్రభాస్‌తోపాటు 'కల్కి' టీమ్‌లో చాలామంది నాకు తెలిసినవారే. వాళ్ల కోసమే ఆ సినిమాలో అతిథి పాత్రలో నటించా. సరదాగా అనిపించింది. ప్రేక్షకులు కూడా నా నుంచి అలాంటిది ఊహించలేదు. దాంతో వాళ్లందరూ సర్‌ప్రైజ్ ఫీలయ్యారు. నా పాత్ర వారికి నచ్చింది'' అని వివరించారు.



## అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: కడుపునొప్పి, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వృద్ధుడు లింగాల రాములు (85), ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండల కేంద్రంలోని తంగడపల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు లింగాల రాములు (85), గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. దీనికి తోడు కొద్ది రోజులుగా ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆదివారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని కుమారుడు లింగాల బిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.



## కమాన్పూర్.శ్రీ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో 25 వసంతాలు కల్యాణ మహోత్సవం

పెద్దపెల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరో న్యూస్ :: కమాన్పూర్.మండలంలోశ్రీ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం పాల్గొన్న భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగింది అలాగే అన్నిరాజకీయ పార్టీల నాయకులు పుర ప్రముఖులు అలాగే శ్రీ హనుమాన్ సేవా సమితి సభ్యులు జంగాపల్లి అజయ్ పిన్ రెడ్డి కిషన్ రెడ్డి దేవునూరిచంద్ర మొగిలి జంగా పెల్లి చిన్న బుర్ర రాజు కొమ్ము శీనుభక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

క్రైమ్ మిర్రర్ మద్దిరాల: సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలాల్లోని గుమ్మడవెల్లి గ్రామాల్లో రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి పురస్కరించుకొని భక్తులు వేకువ జామున నిద్రలేచి స్థానమాచరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల్లో సీతారాముల స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేకంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపేంద్ర వెంకన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల వెంకన్న రేతినేని శ్రీనివాసరావు మాజీ ఎంపిటిసి అండం మల్లయ్య చెవిటి నరసింహ, సురేష్ రమేష్ ,వినోద్ శ్రీధర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కమాన్పూర్ఇనుగంటి రామారావు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరో న్యూస్ : కమాన్పూర్ మాజీ వరాహ స్వామి టెంపుల్ చైర్మన్ ఇనుగంటిహేమలత జగన్నాథరావు కుమారుడు ఇనగంటి రామారావు గారి జన్మదినం సందర్భంగా, గోదావరిఖని లోని అమ్మ పరివార్ అనాథ ఆశ్రమం లో కేక్ కట్ చేసి, పిల్లలకి బట్టలు అందించడం జరిగినది, అలాగే వారికి భోజనం మరియు పండ్లు అందించడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిట్ల గోపాల్ గారికి, మరియు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఇనగంటి రోహిత్ రావు, మెడగోని విజయ్, సయ్యద్ జాకీర్, నారగోని ప్రశాంత్, చెన్నూరు అభిలాష్, పిట్టల తిరుపతి, దోనికేనా విజయ్ ,కమ్మగొని అనిల్, కీర్తి సాయి, దయ్యాల రమేష్, తాటికొండ లింగాచారి, నల్లెల్లి ఈశ్వర్, విష్ణు, ఖదీర్, షఫీ పాల్గొన్నారు,

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.